వేసవి దుక్కులు లాభదాయకం

- మెరుగైన దిగుబడులకు అవకాశం
- భూముల్లో పెరగనున్న సారం
- చీడపీడలు, కలుపు మొక్కల నివారణ



ట్రాక్టర్‌తో దుక్కి దున్నుతున్న రైతు

పంట సాగు పూర్తయ్యాక వేసవిలో భూములు ఖాళీగా ఉంటాయి. ఈ సమయంలో భూసారం పెరిగేలా సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. సాధారణంగా మార్చి, ఏప్రిల్, మే నెలల్లో వేసవి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. నీటి వసతి ఉన్న భూముల్లో తప్ప వర్షాధారంగా పండించే భూములు వేసవిలో ఖాళీగా ఉంటాయి. తొలకరి వర్షాలు కురిసే నాటికి భూమిని లోతుగా దున్ని దుక్కులు చేసుకోవడంతో రైతులకు ప్రయోజనం ఉంటుంది.

బోనకల్‌: వేసవిలో నాగలి దుక్కులు వేయడం లాభదాయకం. పంట కాలం పూర్తి అయిన తరువాత దుక్కులు వేసి నెలరోజుల పాటు ఉంచడం వలన భూమిలో సారం పెరుగుతుంది. ముందస్తు ప్రణాళికలు సాగితే అన్నదాతలు అధిక దిగుబడులు పొందే అవకాశాలున్నాయి. వేసవి దుక్కులు, భూమి చదును, విత్తనాల ఎంపిక, శుద్ధి, ఎరువుల వాడకం, పంటకు అనుగుణంగా భూమిని సిద్ధం చేయడం వంటి ప్రణాళికలు చేపడితే ఎక్కువ దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఎండాకాలం పొలంలో చేసే పనులను బట్టి పంటల దిగుబడి ఆధారపడి ఉండే అవకాశం ఉంది.

బహుళ ప్రయోజనాలు..

- భూమిని 3 నుంచి 5 అంగులాల లోతులో దున్నడం వలన వర్షపు నీరు భూమిలోకి ఇంకుతుంది. భూమి లోతైన పొరలలో నుంచి నీరు ఆవిరి కాకుండా మొక్కకు అందే అవకాశం ఉంటుంది.
- వాలుకు అడ్డంగా దున్నడం వలన కోతకు గురికాకుండా ఉంటుంది. భూమి పైన, కింద పొరలు తిరగబడి నేల సారవంత మవుతుంది.
- వేసవిలో లోతు దుక్కులు వేయడం వలన కలుపు మొక్కలు, ఇతర గడ్డిజాతి మొక్కల కొంత మేర నివారించవచ్చు, చీడపీడలు ఆశించకుండా ఉంటాయి.
- వేసవిలో దున్నడం వలన గత పంటలకు చెందిన పిచ్చి మొక్కలు, ఆకులు, చెత్త నేలలో కలిసిపోయి సేంద్రియ ఎరువుగా తయారవుతాయి.
- ముందుగానే దుక్కి సిద్ధం చేయడం వలన వర్షాలు కురవగానే వానాకాలం పంటలను వేసుకోవచ్చు.
- ఎండుతెగులు ఉన్న ప్రాంతాలలో వేసవి దుక్కులు చేస్తే భూమిలోని శిలీంద్రాలు నశించి తర్వాత పంట కాలానికి ఈ తెగులు తీవ్రత చాలా వరకు తగ్గుతుంది.

భూసార పరీక్షలతో..

రైతులు అధిక పంట దిగుబడులు సాధించేందుకు భూసార పరీక్షలు చేసుకొని విత్తనాలు వేసుకోవాలని రైతులకు వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. ప్రతి ఏడాది తమ భూమిలో మట్టి పరీక్షలు చేసుకొని పంటు వేసుకోవాలని, ఏపంట సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుందో రైతులకు సూచిస్తున్నారు.

ప్రతి ఏటా దుక్కి వేయిస్తాను..



ఖరీఫ్, రబీ పంటలు అయిపోయిన తరువాత ప్రతీ ఏటా ట్రాక్టర్‌తో దుక్కి వేయిస్తాను. దీని వలన కలుపు తక్కువగా రావడంతో పాటు తడుల అవసరాలను అధిగమించొచ్చు.

ఈ దుక్కుల వలన లోపలి బాగం పైకి, పై బాగం లోపలికి వేయడం ద్వారా పంట దిగుబడులు పెరుగుతాయి.

– దూబ శ్రీను, రైతు, ముష్టికుంట్ల

భూమి సారవంతమవుతుంది..



పంట కాలం అయిపోయిన తరువాత పశువుల ఎరువును చేలో వెదజల్లి ట్రాక్టర్‌తో దుక్కి వేయిస్తాను. దీని వలన భూమి గుల్లబారి పంట వేళ్లు బలంగా ఉంటాయి. దిగుబడి కూడా పెరుగుతుంది. వేసవిలో దుక్కి వేయడం వలన భూమికి రెస్ట్ దొరుకుతుంది. భూమిలో పంటకు దోహదపడే వానపాములు వృద్ధి చెందుతాయి.

– బొడ్డుపట్ల నాగచంద్రుడు, రైతు, ముష్టికుంట్ల

వేసవి దుక్కులతో సత్ఫలితాలు..



వేసవిలో దుక్కులు దున్నుకోవడంతో వానాకాలం సాగులో మంచి దిగుబడి పెరుగుతుంది. ఇప్పటికే మండలంలో చాలా మంది రైతులు దుక్కులు దున్ని చేన్లను చదును చేసుకొని వ్యవసాయానికి సిద్ధం అవుతున్నారు. రైతులు వ్యవసాయశాఖ అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలి.

– అబ్బూరి శరత్‌బాబు, ఏఓ, బోనకల్ మండలం

క్లుప్తంగా

అర్హులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలి



మండల పరిషత్‌ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మైనార్టీలు

వైరారూరల్‌: ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ రుణాల మంజూరులో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ.. ముస్లిం మైనార్టీలు గురువారం వైరాలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. మండల వ్యాప్తంగా సుమారు 246 మంది ముస్లింలు దరఖాస్తు చేసుకున్నారు. లబ్ధిదారులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేసేందుకు అధికారులు గురువారం మండల పరిషత్ కార్యాలయానికి ఆహ్వానించారు. ఈ క్రమంలో వికలాంగులు, జనరల్ కేటగిరి కోటాల్లో ఒక్కొక్క యూనిట్‌లు ఉన్నాయన్నారు. లాటరీ పద్ధతిలో ఎంపిక చేయనుండగా లబ్ధిదారులు అడ్డుకొని 246మందిలో ఇద్దరికే ఇవ్వడమేంటని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి ధర్నా నిర్వహించారు. ప్రతి ఒక్కరికీ బ్యాంకు రుణాలు అందించాలన్నారు. దీంతో ప్రత్యామ్నాయం లేక అధికారులు లాటరీ ఎంపిక విధానాన్ని వాయిదా వేశారు.

తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దయానంద్

సత్తుపల్లి: మాది కాంగ్రెస్ కుటుంబమని, పార్టీలో చేరడంతో పుట్టింటికి వచ్చినట్లుగా ఉందని కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ అన్నారు. సత్తుపల్లిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ అని, తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యాన ఆమె చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ మట్టా రాగమయితో పాటు గాదె చెన్నారావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కమల్‌పాషా, నారాయణవరపు శ్రీనివాస్, శ్రీనివాసరావు, సందీప్‌గౌడ్, దిలీప్, భరత్ పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం



మాట్లాడుతున్న పడిగ యర్రయ్య

ఏన్కూరు: ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని గ్రామీణపేదల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పడిగ యర్రయ్య అన్నారు. గురువారం మండలంలోని లచ్చగూడెంలో దేవులపల్లి వెంకటేశ్వరావు జయంతి సభ నిర్వహించారు. అందరూ వెంకటేశ్వరరావు అడుగుజాడల్లో నడవాలన్నారు. కార్యక్రమంలో గ్రామీణపేదల సంఘం నాయకులు వెంకటనర్సయ్య, కల్లీరాంచంద్రయ్య, సొంద్ మియా, లక్ష్మణచారి తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ



చెన్నూరులో కొవ్వొత్తుల ర్యాలీ దృశ్యం

కల్లూరు రూరల్‌: మణిపూర్‌లో క్రైస్తవులపై హింస అంతరించాలని గురువారం చెన్నూరులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. క్రైస్తవులపై దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మత గురువులు జోజిబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపదేశకులు రాంబాబు, సర్వేశ్వరావు, సునీత, మరియదాసు, శ్రీను, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

భట్టి సీఎం కావాలని మోకాళ్లపై నడిచిన అభిమాని

బోనకల్‌: మండలంలోని గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన దారా సురేష్ కుటుంబ సభ్యులు మూడు రోజుల క్రితం తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నం జిల్లా వెళంగిణీ మేరీ మాత పుణ్యక్షేత్రం సందర్శనకు వెళ్లారు. ఈ సందర్భంగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సీఎం కావాలని పుణ్యక్షేత్రంలో సురేష్ కుటుంబ సభ్యులు మోకాళ్లపై నడిచి అభిమానం చాటుకున్నారు.

రజకుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



చాకలి ఐలమ్మ భవనానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి: తెలంగాణ ప్రభుత్వం రజకుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. రూ.2.75 కోట్లతో పట్టణంలోని దోబీఘాట్‌లో చాకలి ఐలమ్మ భవనం, మోడ్రన్ దోబీఘాట్‌ను గురువారం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్‌తో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ఏడాదిలోపే భవన నిర్మాణ పనులు పూర్తి చేసి రజకులకు అందిస్తామని, మంత్రి కేటీఆర్ పర్యటనకు వస్తున్నందున పునాది నిర్మాణ పనులను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. త్వరలోనే ముస్లింల షాదీఖానా, ఎస్సీలకు అంబేడ్కర్ భవనాలకు శంకుస్థాపన చేయడంతో పాటు సొంత జాగ ఉన్న వాళ్లకు ఇళ్లు కట్టించి ఇస్తామన్నారు. తెలంగాణ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ వర్గాన్ని నొప్పించకుండా అన్ని సామాజిక వర్గాలకు భవనాలు నిర్మిస్తూ సామాజిక సమతూల్యతను పాటిస్తుందన్నారు. రూ.100 కోట్లతో సత్తుపల్లిలో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశామన్నారు. సొంత స్థలాల్లో ఇళ్లు కట్టించి ఇస్తామన్నారు. గత ప్రభుత్వాలు ఏనాడైనా సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను చేశారా అంటూ నిలదీశారు. శుక్రవారం నుంచి ఈ నెల 21వ తేదీ వరకు జరిగే తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ తోట సుజాలరాణి, మున్సిపల్ కమిషనర్ కె.సుజాత, కౌన్సిలర్లు మందపాటి పద్మజ్యోతిరెడ్డి, ఎస్‌కె.ఛాంద్‌పాషా, తడికమళ్ల ప్రకాశ్‌రావు, మట్టా ప్రసాద్, ఆనందరావు, మల్లూరు అంకమరాజు, బెల్లంకొండ రాము, యోగానందం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి



ఇంటింటి ప్రచారంలో సంభాని చంద్రశేఖర్

వేంసూరు: బీజేపీ, బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమిలేదని, కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి సాధ్యమైందని, కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంభాని చంద్రశేఖర్ తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని భీమవరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి, అధికారంలోకి వస్తే చేసే కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాగు, సాగు నీరు, కరెంట్, రోడ్లు, ఉపాధి కల్పన కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.2 లక్షలు రుణమాఫీ, 18 ఏళ్లు పైబడిన బాలికలకు ఎలక్ట్రిక్ స్కూటర్లు, రూ.500 లకు గ్యాస్ సిలిండర్ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ మనోహర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పుచ్చాకాయల సోమిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కాసరి చంద్రశేఖర్‌రెడ్డి, మర్లపాడు ఎంపీటీసీ రాఘవరెడ్డి, ఇజ్జగాని మధు, కవిశెట్టి వేణు, కోటా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముగింపు సభకు భారీగా తరలించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌బాబు

ముదిగొండ: సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఖమ్మంలో ముగిస్తున్నందున గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన వెంకటాపురంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొమ్మినేని రమేష్‌బాబు, బీబ్లాక్ అధ్యక్షుడు కందిమళ్ల వీరబాబులు మాట్లాడుతూ.. ఈ నెల 5 నుంచి మండల వ్యాప్తంగా తిరిగే కార్యక్రమంలో భాగంగా యడవల్లి నుంచి ప్రారంభమై ఇంటింటి హాథ్ సే హాథ్ జోడో పాదయాత్రను గుర్తుచేస్తూ ప్రచారం నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుడిపుడి ఝాన్సీ, బీసీ సెల్ అధ్యక్షుడు పల్లపాటి కృష్ణ, వివిధ శాఖల అధ్యక్షులు శంభయ్య, మల్లెల అజయ్, పందిరి అంజయ్య, మందరపు శ్రీనివాసరావు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి



ఎర్రుపాలెం తహసీల్దార్ తిరుమలాచారి

ఎర్రుపాలెం/చింతకాని: ఇళ్లు లేని నిరుపేదలు ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్లు డి.తిరుమలాచారి, మంగీలాల్ అన్నారు. గురువారం ఎర్రుపాలెం, చింతకాని మండలాల్లోని తహసీల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎర్రుపాలెం మండలంలోని రేమిడిచర్ల, కొత్తపాలెం, ఎర్రుపాలెం, తక్కెళ్లపాడు, పెగళ్లపాడు గ్రామాల్లోని, చింతకాని మండలంలోని తిమ్మినేనిపాలెం గ్రామంలోని అర్హులైన పేదలు ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో గ్రామాల్లోని ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్రూం ఇళ్లు రానివారు, ఇళ్ల స్థలాలు లేని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు దారులు తమ దరఖాస్తులతో పాటుగా రేషన్ కార్డు, ఆధార్ కార్డుల జిరాక్స్‌లు, ఫోన్ నంబర్ వేసి తహసీల్‌లో అందించాలన్నారు.

కంటి వెలుగు ప్రారంభం



ఎర్రబోడులో కంటి పరీక్ష చేస్తున్న వైద్యులు

కారేపల్లి: మండలంలోని ఎర్రబోడు గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ సత్యనారాయణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ సూర్యం, వైద్యురాలు నజియా, టెక్నీషియన్ సురేష్ కుమార్, గ్రామ కార్యదర్శి ప్రవీణ్, ఏఎన్‌ఎం కల్పన, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ సేవా ఫౌండేషన్‌కు విరాళం



ఫౌండేషన్‌కు నగదు అందజేస్తున్న టీవీఎం వాకర్స్ క్లబ్ సభ్యుడు చంద్రశేఖర్

మధిర: ఆదరణ సేవా ఫౌండేషన్‌కు టీవీఎం వాకర్స్ క్లబ్ సభ్యుడు పుల్లఖండం చంద్రశేఖర్ తన తల్లి దమయంతి జ్ఞాపకార్థం రూ.10 వేలు నగదును గురువారం విరాళంగా అందించారు. అలాగే వాకర్స్ సభ్యురాలు లింగంపల్లి వెంకాయమ్మ కూడా ఫౌండేషన్‌కు సహాయ సహకారాలను అందిస్తామన్నారు.

కార్మికులకు అండగా ఎర్ర జెండా



మాట్లాడుతున్న భాస్కర్

మధిర: కార్మికులకు అండగా ఎర్ర జెండా ఉంటుందని మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాలడుగు భాస్కర్ తెలిపారు. గురువారం మధిర జోన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధిర నియోజకవర్గంలో ఎర్ర జెండాను ఎగురవేయాలన్నారు. దేశంలో ప్రధాని మోదీ మతం పేరుతో విద్వేషాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. దేశ సంపద కార్పొరేట్ సంస్థలు కట్టబెడుతున్నారని తెలిపారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు, నాగమల్లేశ్వరరావు, నాగరాజు, సుకూర్, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



మధిర: మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్



వైరా: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాములు నాయక్

వైరా/ మధిర/ ముదిగొండ/ బోనకల్/ ఎర్రుపాలెం /కల్లూరురూరల్‌: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రజాప్రతినిధులు అన్నారు. వైరా క్యాంపు కార్యాలయంలో, ముదిగొండ, బోనకల్, ఎర్రుపాలెం, కల్లూరు మండలంలోని మండల పరిషత్ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములు నాయక్, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, ఎంపీపీలు సామినేని హరిప్రసాద్, బీరవెల్లి రఘు, ఎంపీడీఓలు వేణుమాదవ్, బి.శ్రీనివాసరావులు మాట్లాడుతూ.. అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం అన్ని జీపీల్లో ఈ నెల 23వరకు దశాబ్ది ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలన్నారు. 2వ తేదీన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులందరినీ ఆహ్వానించాలని, తెలంగాణా అమరవీరులకు నివాళులు అర్పించాలని సూచించారు. అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించి నేమ్ బోర్డ్‌లు పెట్టాలన్నారు. రైతు వేదికలు ఉన్న గ్రామాలలో ప్రజాప్రతినిధులతో పాటు రైతుబంధు కన్వీనర్ల ఆహ్వానించాలన్నారు. అనంతరం ఎస్సైలు నరేష్, ఎం.సురేష్‌లు మాట్లాడుతూ.. ప్రతి రోజు జరిగే కార్యక్రమాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ బందోబస్తుతో పాటు అధికారులు కూడా తమ వంత కృషి చేయాలని అన్నారు. చెరువుల పండుగ రోజు, బతుకమ్మలకు సాంప్రదాయ బద్ధమైన తెలంగాణ పాటలను మాత్రమే ఏర్పాటు చేయాలని, డీజేలకు మించి ఇతర పాటలను పెట్టరాదని అన్నారు. ప్రతి రోజు కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలల్లో ఖమ్మం ఆర్డీఓ రవీంద్రనాథ్, వైరా బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మద్దెల రవి, రైతు బంధు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్.లాల్ మహ్మద్, ఎంపీపీ పావని, జెడ్పీటీసీ కనకదుర్గ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, మురళీకృష్ణ, కృష్ణార్జున్‌రావుతో పాటు నియోజవర్గంలోని 5 మండలాల బీఆర్‌ఎస్ నాయకులు, జెడ్పీటీసీ సభ్యురాలు దుర్గ, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ సూర్యనారాయణ, ఇరిగేషన్ డీఈ రాంబాబు, తహసీల్దార్లు తిరుమలాచారి, శ్వేత, ఏపీఎం పద్మలత, వైద్యాధికారి స్రవంతి, ఇరిగేషన్ డీఈ శ్రీనివాసరావు, ఎంపీఓ శాస్త్రి, ఎంఈఓ ఇందిరాజ్యోతి, జెడ్పీటీసీ అజయ్‌కుమార్, తహసీల్దార్ బాజ్జీప్రసాద్, ఎంపీడీఓ రవికుమార్, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివలింగం ప్రతిష్ఠ



పూజలు చేస్తున్న భక్తులు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండుగలపాడు సమీపంలోని సాయిబాబా మందిరంలో గురువారం శివలింగం, గురునాథ్ సాయినాధుని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విగ్రహాలను ప్రతిష్ఠించిన తర్వాత భక్తులు పాలభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రవీందర్, భాస్కర్, చింతయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామికి ప్రత్యేక పూజలు



సీతారామచంద్రస్వామి ఆలయంలో ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న దృశ్యం

పెనుబల్లి: మండలంలోని గణేషన్‌పాడులో గురువారం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో హోమం నిర్వహించి, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ చేసి, శ్రీ సీతారామ లక్ష్మణుల, హనుమ విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు వేరు, వేరుగా హాజరై శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

సాయిబాబా ఆలయంలో..

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు, భీమవరం, ఎర్రుపాలెం గ్రామాల్లోని సాయినాధుని ఆలయాల్లో గురువారం అర్చకులు సాంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బాబాకి పంచామృతాలతో అభిషేకాలు, పూజలు చేశారు. మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఖరీదు అప్పారావు-సీతారత్నం దంపతులు, మన్నే రమేష్-లక్ష్మీ దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటస్వామి, సుబ్బారావు, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

శివపార్వతులకు..



చింతకాని: బస్వాపురంలో శివపార్వతుల విగ్రహాలను ఊరేగిస్తున్న గ్రామస్తులు

చింతకాని: మండలంలోని బస్వాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా గురువారం శివపార్వతుల విగ్రహాలను గ్రామ పురవీధుల్లో ఊరేగింపును నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సాంబలక్ష్మీ, ఉపసర్పంచ్ మార్గం రమాదేవి, ఎంపీటీసీ కొరివీరమ్మ, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో..




ఆంజనేయస్వామి ఆలయంలో సుధాకర్, మువ్వా విజయబాబు, తదితరులు

సత్తుపల్లిరూరల్‌: మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభ్యర్థి కొండూరు సుధాకర్ గురువారం హనుమాన్‌నగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అవని వెంచర్‌లోని డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, తుంబురు దయాకర్‌రెడ్డితో కలిసి గృహ ప్రవేశం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని పర్యటనలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాంబాబు, కృష్ణారెడ్డి, రవీందర్‌రెడ్డి, కోటేశ్వరరావు, సాయి, భాస్కర్ పాల్గొన్నారు.


అరెస్ట్ చేయాలి

తల్లాడ: క్రీడాకారిణిపై లైంగిక వేదింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేయాలని అఖిల పక్షం నాయకులు తెలిపారు. తల్లాడ బాట్లింగ్ యూనిట్ వద్ద గురువారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఎంపీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి ఎస్‌కె.లాల్‌మియా, సీపీఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, డి.శ్రీనివాసరావు, జి.కృష్ణ, వెంకటేష్, సత్యనారాయణ, రామారావు, రాములు, వెంకన్న, నరసరావు, రాంబాబు, రామ్మూర్తి, పుల్లయ్య, శ్రీను, వేలాద్రి పాల్గొన్నారు.



అటెన్షన్ ప్లీజ్

తాగునీరు అందించాలి



తాగు నీటి కోసం తల్లాడ ఎస్సీ కాలనీ వాసులు అల్లాడుతున్నారు. గత కొన్ని రోజులుగా తల్లాడ గ్రామ పంచాయతీ శివాలయం ఎదురుగా ఉన్న ఎస్సీ కాలనీలో తాగునీరు సరఫరా జరగక ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా శివాలయం వద్ద ఉన్న వాటర్ ట్యాంక్‌కు నీరు సరిగా ఎక్కడం లేదు. దీంతో 300 మంది మంచి నీటి కోసం రెండు కిలో మీటర్లు దూరం కాలి నడకన వెళ్లి బావి వద్ద నుంచి మంచి నీరు తెచ్చుటుకుంటున్నారు. - తల్లాడ

ప్రశ్నించాల్సిన అధికారి : నితిన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, తల్లాడ
సెల్ నంబర్ : 7995660550